నర్మెటలోని రైతువేదికకు రైతులు రాకపోవడంతో ఖాళీగా కుర్చీలు

'రైతు నేస్తం'కు స్పందన కరువు

నర్మెట, జూన్ 16: రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌కు రైతులు కరువయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించిన రైతు నేస్తం కార్యక్రమాన్ని మండలంలోని ఆయా రైతు వేదికల్లో అధికారులు వీడియో ద్వారా ప్రదర్శించారు. మండల కేంద్రంతో పాటు వెల్దండ, హన్మంతాపూర్ రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్‌లు ఏర్పాటు చేయగా నర్మెట రైతు వేదికలో కేవలం నలుగురు రైతులు మాత్రమే హాజరవడం విశేషం. మిగతా చోట్ల సైతం తగినంత రైతులు హాజరుకాకపోవడంతో ఏ ఈవోలు రైతులకు ఫోన్లు చేసి రప్పించారు. మండలంలో ఏఈవోలు, ఏవో రైతులకు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ల్యాప్‌టాప్ అందిస్తున్న దాత లక్ష్మీనారాయణరెడ్డి

పాఠశాలకు ల్యాప్‌టాప్, గ్లాసులు అందజేత

బచ్చన్నపేట, జూన్ 16 : రిటైర్డు హెచ్ఎం లింగాల లక్ష్మీనారాయణరెడ్డి, ఏఐజీ ఆసుపత్రి సహకారంతో డాక్టర్ శ్రావణి మండలంలోని దబ్బగుంటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు ల్యాప్‌ట్యాప్‌తోపాటు గ్లాసులను అందించారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఎంఈవో వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. విద్యార్థులు రాగిజావ తాగేందుకు గ్లాసులు అందించిన దాత శ్రావణిని ఉపాధ్యాయులు అభినందించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలకిషన్‌రావు, రొండ్ల దినేశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు గొట్టె కనకయ్య, అమీర్, శ్రీవిద్య, దీక్షిత, మమత, పద్మ పాల్గొన్నారు.

WANTED CHEMISTRY FACULTY
A reputed English Medium High School in HANUMAKONDA requires CHEMISTRY FACULTY to deal IIT Foundation from 6th to 10th Classes.
Interested and Experienced Candidates may Contact Immediately. ★ Attractive Salary
Cell: 9989734513

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF
jobs Apply Now!
★PHARMACY BOYS (Experienced)
★LAB TECHNICIANS (Experienced)
★COMPUTER OPERATORS & SUPERVISORS
Guardian Hospital, Mulugu 'X' Road, WGL. 12 to 2 PM.
NTW-522

WANTED
★ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10th, ఇంటర్, డిగ్రీ పాసైనవారు అర్హులు. ఆకర్షణీయమైన జీతం రూం+భోజనం ఫ్రీ, ఇన్సెంటివ్స్ కలవు. సెల్: 7337378927, 7842425065.
NTW-337101

★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

BUSINESS OFFER
★Need Monthly Returns? Get your Own International Capital Market Trading Account. Profit Sharing/Fixed Returns, Safe & Secure. 6301859174.
NT-325295

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME
I, KANDIKONDA TEJASRI D/o KANDIKONDA POSHALU R/o. 27-8-7, Shanthi Nagar, Hasanparthy, Hanumakonda, Warangal, TG, 506371. Change My Name As NEDUNURI TEJASRI W/o NEDUNURI KOTESHWAR RAO For All Puposes.

CHANGE OF NAME
I, BHUKYA SOMLA NAIK R/o H.No. 31-3-2021, Road No.3, Venkateswara Colony, TNGOS Phase-2, 100 Feet Road, Waddepally, Hanamkonda Mandal, Hanumakonda District-506 370. T.G. Have Changed My Name From BHUKYA SOMLA to BHUKYA SOMLA NAIK For All Puposes.

CHANGE OF NAME
I, NELLI SHIRISHA D/o NELLI SATHISH, R/o H.No. 1-3/A, Karepalli Village, Singareni Mandal, Khammam District-507122. T.G. Have Changed My Name From NILLI SANGEETHA to NELLI SHIRISHA For All Puposes.

CHANGE OF NAME
★I, SHAIK MUSTAFA HYDER ZIYAD (Old Name) H.NO.3-16-189/15/A/1, Dreamland Colony, Near Pothana College, KU Road, Hanumakonda City & Dist-506011. T.G. Have Changed my Name from SHAIK MUSTAFA HYDER ZIYAD TO SHAIKH MUSTAFA HYDER ZIYAD (New Name) S/o SHAIK MUJAB HYDER THARIQ for all purposes.
NTW-6707

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో దేవరుప్పుల మండల నాయకులు

కేటీఆర్‌కు మద్దతుగా నినాదాలు చేస్తున్న కొడకండ్ల మండల నాయకులు

హామీలపై ప్రశ్నిస్తే కేటీఆర్‌పై కేసులు

- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు
- బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ నాయకుల హెచ్చరిక
- కేటీఆర్‌కు సంఘీభావంగా హైదరాబాద్‌కు తరలిన పార్టీ శ్రేణులు

దేవరుప్పుల, జూన్ 16: గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలు అమలు చేయలేక డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం తప్పదని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఫార్ములా–ఈ రేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను సోమవారం మరోసారి ఏసీబీ పిలిచిన నేపథ్యంలో ఆయనకు మద్దతుగా మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు తరలివెళ్లాయి. ఈ సందర్భంగా మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, తీగల దయాకర్, బస్వ మల్లేశ్, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపు మేరకు మండలం నుంచి వందలాదిగా బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు మద్దతుగా తెలంగాణ భవన్‌కు చేరినట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నదని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా– ఈ కేసు అంటూ డ్రామాలు ఆడుతున్నదన్నారు. వీటన్నింటిలో కేసీఆర్, కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులంతా క్లీన్ చీట్‌తో బయటపడుతారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ రాంసింగ్, కారుపోతుల భిక్షపతి, కొల్లూరు సోమయ్య, వంగ అర్జున్, మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి, కొత్త జలేందర్‌రెడ్డి, సుడిగెల హనుమంతు, చింత సోమయ్య, అనంతోజు కృష్ణమూర్తి, బానోత్ రాజన్న, పాము మోహన్, కోతి ప్రవీణ్, ఖాసీం, మేడ విద్యాసాగర్, గొడుగు మల్లికార్జున్, పానుగంటి కృష్ణ, కాసర్ల దయాకర్‌రెడ్డి, కుతాటి నర్సింహులు, కాడబోయిన యాదయ్య, గోపాల్దాస్ మల్లేశ్, గడ్డం రాజు, గంగారపు అరుణ్, ఇంద్రస్వామి, వడ్లకొండ శ్రీకాంత్, భూక్యా వెంకట్ పాల్గొన్నారు

కొడకండ్లలో..

కొడకండ్ల : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్‌పై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. బీఆర్ఎస్‌పై కుట్రలకు పాల్పడుతున్న సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీనాయక్, కొడకండ్ల మార్కెట్ మాజీ చైర్మన్ పేరం రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, సోషల్ మీడియా పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ దేశగాని సతీశ్ పాల్గొన్నారు.

ఏఈకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

జనగామ రూరల్,జూన్16 : జనగామ మండలంలోని పలు గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న డీడీల సమస్యను పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్ కోరారు. సోమవారం జనగామ రూరల్ ఏఈకి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. పొలాల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని, దీంతో పశువులు, రైతులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. రైతులు కట్టిన డీడీలతో పనులు చేయాలని కోరారు. మండ బీరయ్య, విజయ్‌కాంత్, రజినీకాంత్, బాలు పాల్గొన్నారు.

'ప్రజావాణి' అర్జీలను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్

కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇస్తున్న బాధితులు

జనగామ రూరల్, జూన్16 : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి'లో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌తో కలిసి వివిధ సమస్యపై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పుడికప్పుడు దరఖాస్తులపై విచారణ చేసి సంబంధిత దరఖాస్తుదారుడికి సమాచారం అందించాలన్నారు. ఈరోజు వివిధ సమస్యలపై 56 దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల చెందిన అధికారులతో పలు అంశాలపై కలెక్టర్ రివ్యూ చేశారు. ఇందిరమ్మ ఇండ్లపై మాట్లాడుతూ మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేపట్టేలా మండల స్పెషల్ అధికారులు పర్యవేక్షించాలని ఆయన కోరారు. ప్రొసీడింగ్స్ తీసుకున్న వారి జాబితాను ప్రతి ఎంపీడీవో కార్యాలయంలో ప్రదర్శించాలన్నారు. పాఠశాలలు ప్రారంభం కావడంతో అధికారులు సందర్శించి మధ్యాహ్న భోజనం తయారీని పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమన్‌నాయక్, ఆర్డీవోలు గోపిరామ్, డీఎస్ వెంకన్న, డీఆర్డీవో వసంత, డీపీవో స్వరూపారాణి, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

తమ్మడపల్లి(జీ)లో మాట్లాడుతున్న తహసీల్దార్ శంకరయ్య

జఫర్‌గఢ్/బచ్చన్నపేట/జనగామ రూరల్/దేవరుప్పుల, జూన్ 16 : భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శంకరయ్య అన్నారు. మండలంలోని తమ్మడపల్లి(జి)లో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భూసమస్యలపై రైతుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. శంకరయ్య మాట్లాడుతూ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌బాబు, ఆర్ఐలు బాలరామ్, దేవేందర్ పాల్గొన్నారు. బచ్చన్నపేట, మండలం గంగాపూర్, కట్కూర్‌లో నిర్వహించిన సదస్సుల్లో తహసీల్దార్ ఫణికిశోర్ మాట్లాడారు. గ్రామాల్లో భూసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నదన్నారు. వీటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ స్రవంతి, ఆర్ఐలు వంశీకృష్ణ, మునావర్ పాల్గొన్నారు.

భూసమస్యలపై దరఖాస్తులిస్తే పరిష్కరిస్తాం

భూసమస్యలపై రైతులు రెవెన్యూ అధికారులకు దరఖాస్తులిస్తే వాటిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తారని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని శామీర్‌పేటలో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శివరాజ్‌యాదవ్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి సమస్యలున్నా దరఖాస్తు చేస్తే వాటిని అధికారులు స్వీకరించి పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హుస్సేన్, డీటీ శేఖర్, ఆర్ఐ అన్వేశ్, కార్యదర్శి స్వప్న, నాయకులు సర్వాల నర్సింగరావు, లింగాల నర్సిరెడ్డి, బన్సీ నాయక్, చాడకొండ కృష్ణారెడ్డి, వీరమల్లు, ఉపేందర్, సాదం మధు, నరేందర్, ప్రవీణ్, రాజు, రవి పాల్గొన్నారు.

కడవెండిలో 207 వినతిపత్రాలు

దేవరుప్పుల మండలం కడవెండిలో జరిగిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ అండాలుకు 207 వినతిపత్రాలను రైతులు అందించారు. అండాలు మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ భూముల సమస్యకు రెవెన్యూ సదస్సుల్లో పరిష్కారం లభిస్తుందన్నారు. భూముల ధరలు భారీగా పెరగడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంఆర్ఐ రాజు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి నంబర్లు ఇవ్వాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం కార్యకర్తలు

జనగామ రూరల్, జూన్16 : జనగామ పట్టణంలో వీరనారి చాకలి ఐలమ్మ నగర్‌లో ఇందిరమ్మ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి ఇంటి నంబర్లు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. కనకారెడ్డి మాట్లాడుతూ 2012–13వ సంవత్సరంలో ఇండ్లు కట్టుకున్న వారికి ఇంటి నంబర్లు కేటాయించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేద ప్రజలను రోడ్డుపైకి తేవడమేనా అని ఆయన ప్రశ్నించారు. ఇక్కడ ఉంటున్న ప్రజలకు వసతులు కల్పించాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సంబంధిత అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బొట్ల శేఖర్, బూడిద గోపి, సుంచు విజేందర్, పోత్కనూరి ఉపేందర్, రమావత్ మిట్యానాయక్ పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలి

వినతిపత్రం ఇస్తున్న ప్రవీణ్

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 16 : మండలంలోని సముద్రాలలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను నిరుపేదలకు ఇవ్వాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. బీఆర్ఎస్ పాలనలో సముద్రాలకు 12 డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేశారన్నారు. వీటి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు అందించాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు.

పంటల సాగులో సూచనలకే వీసీ యూనిట్లు

రైతువేదికల్లో వ్యవసాయ అధికారుల వెల్లడి

దేవరుప్పులలో వీడియో కాన్ఫరెన్స్ పరిశీలిస్తున్న రైతులు

దేవరుప్పుల/లింగాలఘనపురం/ బచ్చన్నపేట/ జఫర్‌గఢ్/ చిల్పూరు/ స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 16: మండల కేంద్రంతోపాటు కడవెండిలోని రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను సోమవారం రాజేంద్రనగర్‌లోని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. మండల వ్యవసాయ అధికారి బ జ్జూరి దివ్య మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంలో మరిన్ని వివరాలు తెలియజేసేందుకు వీడియో కాన్ఫరెన్స్ ఉపయోగపడుతుందని తెలిపారు. అధునాతన సాంకేతికతను, కొత్త వంగడాలు, సబ్సిడీలను వ్యవసాయ శాఖ రైతులకు వివరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ట్రాన్స్‌కో ఏడీఈ అనిల్‌కుమార్, ఏఈ నర్సింహారెడ్డి పాల్గొన్నారు. లింగాలఘనపురం మండలంలోని రైతు వేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. బండ్లగూడెం లో ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ శ్రీలతారెడ్డి, కుందారంలో ఏవో వెంకటేశ్వర్లు, ఏఈవో వెన్నెల, సిరిపురంలో ఏఈవో ప్రత్యూష పాల్గొన్నారు. బచ్చన్నపేట మండలం రామచంద్రాపూర్, పడమటిసేవాపూర్ క్లస్టర్ పరిధిలోని నాగిరెడ్డిపల్లి రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్‌ను ప్రారంభించారు. జనగామ ఆర్డీవో గోపీరాం, ఏవో విద్యాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఉదయం 10 గంటలకు వ్యవసాయ శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పంటల సాగుపై సూచనలు ఇస్తారని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో మల్లికార్జున్, ఎంఈవో వెంకట్‌రెడ్డి, ఏఈవోలు పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండలం తీగారం, కూనూరు, ఉప్పుగల్లు గ్రామాల్లోని రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను సోమవారం ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు మాట్లాడుతూ పంటల సాగులో మెళకువలు తెలుసుకునేందుకు ప్రతి మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచనలు ఇస్తారని తెలిపారు.మండల వ్యవసాయాధికారి కరుణాకర్‌రెడ్డి, ఏఈవోలు పాల్గొన్నారు.

వీసీ యూనిట్లతో ప్రయోజనం : ఆర్డీవో

చిల్పూరు మండలంలోని రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు సాగుపరంగా మేలు జరుగుతుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న అన్నారు. మండలంలోని మల్కాపూర్ రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్‌తోపాటు శివునిపల్లి, తాటికొండ క్లస్టర్ పరిధిలోని రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ప్రారంభించారు. స్టేషన్ ఘన్‌పూర్ రైతు వేదికలో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్య, సొసైటీ డైరెక్టర్ చింత ఎల్లయ్య, శివునిపల్లిలో ఏడీఏ వసంత సుగుణ, ఏఈవోలు ఈశ్వరి, ప్రతిభ, అఖిల, లైన్ ఇన్‌స్పెక్టర్ పెద్దిరెడ్డి , తాటికొండలో సొసైటీ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, ఏఈవో శ్రావణి పాల్గొన్నారు.

అక్రమంగా చెరువు మట్టి తరలిస్తే చర్యలు

'నమస్తే తెలంగాణ' కథనానికి అధికారుల స్పందన

ఇటుక బట్టీలను పరిశీలిస్తున్న తహసీల్దార్ ఫణికిశోర్

బచ్చన్నపేట, జూన్ 16 : ప్రభుత్వ అనుమతి లేకుండా చెరువు మట్టిని ఇటుకల తయారీకి తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ ఫణికిశోర్ హెచ్చరించారు. 'యథేచ్ఛగా చెరువు మట్టి తరలింపు' శీర్షికన సోమవారం 'నమస్తే తెలంగాణ'లో వెలువడిన కథనంపై వారు స్పందించారు. తహసీల్దార్ ఫణికిశోర్, ఆర్ఐలు వంశీకృష్ణ, మునావర్ ఇటుక బట్టీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా సారవంతమైన చెరువు మట్టిని తరలించి ఇటుకలు తయారు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అక్రమంగా మట్టి తరలిస్తే కేసులు తప్పవన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇటుక బట్టీల్లో చెరువు మట్టి కన్పిస్తే వాటిని సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. అనుమతి లేకుండా చెట్లను కొట్టి ఇటుక కాల్చేందుకు వినియోగించ కూడదన్నారు.

ఆపరేషన్ కగార్‌పై నిరసన ర్యాలీ వాయిదా

జఫర్‌గఢ్, జూన్ 16 : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలంటూ సోమవారం నిర్వహించాల్సిన శాంతి ర్యాలీని అనివార్య కారణాలతో వాయిదా వేసినట్లు సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేశ్ తెలిపారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించేందుకు సన్నాహాలు చేశామన్నారు. అనివార్య కారణాలతో వాయిదా పడిన ర్యాలీని త్వరలోనే ప్రకటిస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో ఎండీ జాఫర్, మల్లయ్య, కుమార్ పాల్గొన్నారు.

చిన్నారులకు పలకలు అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

రఘునాథపల్లి, జూన్ 16: లయన్స్‌క్లబ్ చేపడుతున్న సామాజిక సేవలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు రాణి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు పలకలు పంపిణి చేశారు. రాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపితే ఆర్థికంగా భారమన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్‌వాడీ టీచర్ రేణుక, లయన్స్ క్లబ్ సభ్యులు మంసోజ్ లక్ష్మణ్, కూరెళ్లి వేదకుమార్, కరిమికొండ ప్రదీప్, రహీంపాషా పాల్గొన్నారు.

19న మండల స్థాయి క్రీడా పోటీల ఎంపిక

జనగామ రూరల్,జూన్16 : మండల స్థాయి క్రీడాపోటీల ఎంపికలు జనగామ పట్టణంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో ఈనెల 19న నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శంకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు ధర్మకంచ మినీ స్టేడియంకు ఉదయం 9 గంటలకు చేరుకోవాలన్నారు. ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని కోరారు. మూడవ తరగతి పాసై 1 సెప్టెంబర్ 2016 నుంచి 31 ఆగస్టు 2017 మధ్యలో జన్మించి ఉండాలన్నారు. వివరాలకు 917710 1383లో సంప్రదించాలని ఆయన సూచించారు.

విద్యార్థులతో మండల విద్యాశాఖాధికారి జానకి, ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

తరిగొప్పుల,జూన్ 16: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాశాఖాధికారి జానకి అన్నారు. సోమవారం మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం, స్కూల్ పిల్లలకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం రవీందర్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సుజాత, స్కూల్ టీచర్స్ మంజుల, సునీత, వంశీ, అంగన్వాడి టీచర్, సంతోష, సీఆర్‌పీ మహాలక్ష్మి పాల్గొన్నారు.

డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ పనుల పరిశీలన

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 16 : డివిజన్ కేంద్రంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను సోమవారం ఆర్డీవో డీఎస్ వెంకన్న పరిశీలించారు. పాత ఎంపీడీవో కార్యాలయం స్థానంలో రూ. 26 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ పనులను ఆర్ అండ్ బీ డీఈ సతీశ్, తహసీల్దార్ వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ స్థలంలోని మిషన్ భగీరథ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు శిథిలావస్థకు చేరుకున్నట్లు అధికారుల గుర్తించారు. నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఆర్డీవో తెలిపారు.

చిన్నారులతో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్

ప్రైవేటుకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో బోధన

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 16 : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆట పాటలతో కూడిన విద్యాబోధన అందిస్తున్నట్లు అంగన్‌వాడీ టీచర్ గనగాని మంగ అన్నారు. సోమవారం మండలంలోని మీదికొండలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అమ్మ మాట–అంగన్వాడీ బాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంగ మాట్లాడుతూ రెండున్నర ఏళ్ల నుంచి మూడు సంవత్సరాల వరకున్న పిల్లలకు నర్సరీలో బోధిస్తున్నట్లు తెలిపారు. మ